# అరుంధతి

రచన:
శ్రీ అయ్యదేవర పురుషోత్తమరావు

రఘురామ్ బి. యే చదువుతున్నాడు. గదికోసం నాలుగురోజులనుంచి కాలేజీకికూడా స్వస్తిచెప్పి తిరుగుతున్నాడు. కాని అతని ఆశ అడియాస అవుతున్నది. ప్రాణం విసిగింది. అక్కడ ఒక చిన్న అరుగు కనుపించింది. దానిమీద కూలబడిపోయాడు. ఒకమాటు జేబురుమాలతో ముఖాన్ని తుడుచుకున్నాడు'

"పాడు పట్నాలు! కాళ్లకు బలపాలు కట్టినయి. ఎందుకు వెధవ చదువు ముష్టి చదువునూ? ఇన్నాళ్లు తిరిగి ఒక చిన్నగది సాధించ లేదంటే నా తెలివి తెల్లవారినట్లే వుంది. బస్తీ చదువులు చదివి బస్తీలో చలామణీ కాకపోతే ఏం ప్రయోజనం? ఏ ఇంటికి పోయినా "ఇచ్చేదేమీ లేవు" అని సమాధానం. బయట అద్దెకివ్వబడును అని బోర్డు. లోపలకు వెళ్ళి అడిగితే 'కాలేజీ పిల్లలా!' అంటూ క్రిందికీ మీదికీ ఎగాదిగా చూసి "యిక్కడే గదులూ కాళీలేవు" అని సమాధానం చెప్పటం.

అసలు చదువుకునేవాళ్లకివ్వటమే వాళ్ళకిష్టముండదుట, ఇదేం ప్రారబ్ధం; యిస్తే మేమేం కొరుక్కు తింటామా? అవునులే! 'భ్రహ్మచారి శతమర్కటం' అన్నారు. వీళ్లని నమ్మేదెవరు? ఒంటి బ్రహ్మచారికి కొంపనివ్వటానికి ఎవరు సాహసిస్తారు? పెళ్లయినా బాగుండేది. సమేతంగా వుంటే ఎవరికైనా కనికరం కలిగేదేమో! ఆగంతుకంగా పెళ్లాం రమ్మంటే ఎక్కడ్నుంచి వస్తుంది? అయినా ఎందుకులే అదొక బెడద; హాయిగా యీ నాలుగు రోజులు జీవితం వెళ్లకుండా, భగవంతుడు మెడకు అదొకటికూడా కట్టతాడు.

అటు ఎవరో పోతున్నారు. అతని మనస్సా మనిషివైపు గుంజింది, కాళ్లు మనస్సుమాట విన్నాయి. అతనికి తెలియకుండానే ఆ వ్యక్తి నతడు కలుసుకున్నాడు. "ఇక్కడేమైనా ఒక చిన్నగది కాళీగా వుందాండి" అన్నాడు అప్రయత్నంగా. లేకపోతే అనడు. అలాంటివి ఇదివరకెన్ని జరగలేదు. అయినా ఏ పుట్టలో ఏ పాముందో? ఎవర్నడిగితే ఏం సమాధాన మొస్తుందో? న్యాయంగా అది అతడు వేసిన ప్రశ్నగాదు. అందుకే సరైన సమాధానం వచ్చింది. "ఆ వీధిలో ఒక గేటు, గేటుప్రక్క నొక గదివున్న ఇల్లుంది. ఆ ముందుగది కాళీగానే వున్నట్టుంది వెళ్ళి కనుక్కోండి" అని సమాధానం వచ్చేసరికి, రఘురామ్ ప్రాణం లేచివచ్చింది. అతనికెక్కడో తళుక్కు మన్నట్లయింది. ఆ వీధిలోకి వెళ్ళి పరీక్షించాడు.

అక్కడ ఒక ఇల్లు వుంది. ఆ చెప్పిన మాటలకి ఆ ఇంటికి పోలికకుదిరింది. ఆ ఇల్లేనని నిర్ధారణ అయింది.

ఎవరి నడగటం? ఎట్లా అడగటం? అనే సందిగ్ధ వస్తలోపడి కొట్టుకుంటున్నాడు రఘురామ్. అతడు మొఖమాటు మనిషి. నిజానికి అదే అతన్నింతకాలం ఇల్లు దొరక్కుండా చేసింది. దేనికైనా తెగించి సాహసించినవాడికే యీ రోజులు. లేకపోతే 'వాజమ్మ' అనిపించుకుంటాడు.

రెండుసార్లు ఆ ఇంటిముందు పచార్లు చేశాడు. ఇంతలో ఆ యింట్లోంచి ఒక ముసలమ్మ వాకిట్లో వచ్చింది. కాస్త ధైర్యం తెచ్చుకుని రఘురామ్అడిగాడు.

"ఈ ఇంట్లో ఏమైనా అద్దెకిచ్చే గదివుందా అండి!" అని అడిగాడు.

"ఈ గది వుందికాని కావలిస్తే చూసుకోండి" అని ఆ ముసలమ్మ లోపలకుపోయి వీధి తలుపు తీసింది. రఘురామ్ హృదయం పదిలపడింది. లోపలకు వెళ్ళి అంతా చూసుకున్నాడు. ఆ గదిలోపల రెండువైపుల తలుపులున్నాయి. ఒకటి ఇంటిలోనిది; రెండవది దొడ్డిలోకి పోయేది. ఆమె ఒక తలుపు తీసి అన్ని అవశ్యాలకు అనుకూలించే అన్ని మార్గాలు చూపించింది. ఆ ఇల్లు ప్రత్యేకంగా వుంది. అందులో ఎవరికీ రెండో కాపరం ఉండేందుకు వీలులేదు. ఆ ముందుగది మాత్రమే అద్దెకివ్వటానికి నిర్ణయించుకున్నారు. ఆ విషయం ఆమె చెప్పింది. రఘురామ్ తల ఊపాడు.

"సరే! గంటలో సామాను తెస్తాను" అన్నాడు.

అద్దె విషయం అడగనందుకు ఆమె విస్తుపోయింది. ఆ మాట అడిగింది. దానికి "మీ యిష్టం" అన్నాడు. ఆమె దానికి నిర్ఘాంత పోయింది. ఆమె ఎక్కువ చెప్ప

లేక పోయింది. ఆమె చెప్పినదానికి రఘురామ్ అంగీకరించాడు. అతనికి ఆ వైపు ఇంకెవ్వరూ కనుపించలేదు. అదివరకా ఇంటికి అద్దె ఎక్కువ చెప్పిన కారణంగా ఎవరూ తిరిగి రాలేదు. అట్లా జరగటం రఘురామ్ అదృష్టం గాబోలు. ఆమెవద్ద సెలవు తీసుకొని రఘురామ్ వెళ్ళిపోయాడు.

సాయంత్రం సామాను తీసికొని రఘురామ్ వచ్చాడు.

“మధ్యాన్నమే వస్తానని యిందాకా రాలేదేం నాయనా?” అంది ఆ యింటి ముసలమ్మ.

“కాలేజీకి వెళ్ళి రావటంలో ఆలస్యమైంది. ఇల్లు కోసం తిరగటంవల్ల నాలుగు రోజులుగా కాలేజీకి వెళ్ళటం పడలేదు ‘ఇల్లు దొరికింది గదా యీరోజైనా వెళ్ళివద్దామని వెళ్ళాను” అన్నాడు రఘురామ్.

“అయ్యో పాపం! అట్లాగా” అంటూ అన్నీ మళ్ళీ చూపించింది.

రఘురామ్‌ని చూడగానే ఆమెకు అతనిపై అనురాగం కలిగింది. అతడు చాలా బుద్ధిమంతుడుగా గోచరించాడు. అది అతని ముఖ వర్చస్సు చేసిన మహోపకారం. అతని సుందర విగ్రహం, ఇరవైఏళ్ళ వయస్సు మాటల పొందిక మర్యాద లక్షణాలు ఆమెను బాగా ఆకర్షించాయి.

రఘురామయ్య కుర్చీ వేసుకుని అందులో కూలబడ్డాడు. ఏమిటో ఆలోచిస్తున్నాడు. ఆ ఆలోచనకు అంతూ పంతూ లేదు. అసలతనేమి ఆలోచిస్తున్నది అతనికే అర్థంగాదు. “ఈ కాస్త కాఫీతాగు నాయనా! అలసి నట్లున్నావు” అనేవరకు అతడీ ప్రపంచంలోనే లేడు.

“ఎందుకండీ! పెద్ద వారికి నాకోసం యీ శ్రమ!!” అన్నాడు తెప్పరిల్లి.

“ఏదో నాయనా! బస్తీ వచ్చావు చదువుకోవాలని నీకిక్కడెవరున్నారు. తల్లాతోడా. ఇట్లా కష్టబడి చదివి యింటికే వస్తే మీఅమ్మ నీమంచి చెడ్డలు కనుక్కోరూ? పాపం! ఎండనపడి ఎంత దూరం నుంచి వచ్చావో ఏమో? ముఖం వాడివుంది. అందుకనే చేతనైన సహాయం చేద్దామని యీకాస్త కాఫీ తెచ్చాను. ఇందులో కొండలు తరుక్కుపోయే దేముంది? ఇక్కడికి హోటలు కూడా ధూరం, ఇప్పుడే వచ్చి అపుడే ఏం వెడతావని తీసికొచ్చాను. తాగు నాయనా చల్లారుతుంది” అని చేతికిచ్చింది.

ఆ విపరీత మర్యాదకు ఆకన్న తల్లి వాత్సల్యానికి అతడు ముగ్ధుడై పోయాడు. తనతల్లి సాక్షాత్కరించిందనుకున్నాడు. అది తాగేసరికి అతనికి కొండంత బలం చేకూరింది.

“నీ సామానంతా సర్దుకో నాయనా!” అని కప్పు తీసుకొని వెళ్ళి పోయింది,

రఘురామ్ సామాను సర్దుకో నారంభించాడు. అంతా పూర్తయ్యే సరికి ఎనిమిది గంటలైంది తలుపు తాళం వేసి భోజనానికి వెళ్ళిపోయాడు.

## 2

రఘురామ్ ఆరాత్రి యింటికి పది గంటలకు వచ్చి పడుకున్నాడు. ఆ ముసలమ్మ అతణ్ణి నిత్యము పలకరించేది రెండురోజులైంది. అతడు రోజు రాత్రి తొమ్మిది గంటల నుంచి ఉదయం తొమ్మిది గంటల వరకు గదిలో వుంటాడు. రోజూ పలుకరించే ముసలమ్మ ఆరోజు కనిపించలేదు. రఘురామ్ యింటికి రాగానే పడుకొని నిద్రపోయేవాడు. ఉదయం కాలకృత్యాలు తీర్చుకుని వెళ్లిపోయేవాడు. అయింటిలో ఎవరున్నది అతనికి తెలియదు; సరిగ అలికిడేగాదు.

మరునాడుదయం. స్నానంచేసి భోజనానికి వెళ్ళాలని ఒకతుండు కట్టుకొని రెండవది మీద వేసికొని స్నానాల గదివైపు వెళ్ళాడు.

ఇంటివారికి యితనికి ఒక్కటే స్నానాల గది. రోజూ అతనక్కడే స్నానం చేసేవాడు. తలుపు తెరిచే ఉంది. అలవాటు చొప్పున లోపలకు వెళ్ళాడు. ఎదురుగా అతని కొక పడుచుపిల్ల కనుపించింది. ఆమె వివస్త్రీ, ఆమెను చూచి అతడు దిగ్భ్రాంతి జెందాడు. భుజముమీది తుండు జారిపోయింది. మేనంతా గగుర్పొడిచింది. అతడు ఒక అడుగు ముందుకుగాని వెనక్కుగాని వేయలేక పోయాడు.

ఆమెకూడ అట్లే స్తంభించి పోయింది. కాని తొందరగ తెప్పరిల్లింది. అక్కడ ఆమె మరుగుపడటాని కవకాశం లేక పోయింది. తన కరకమలాల్నే సదుపయోగం చేసుకుంది. ఆమె నోరెత్తలేక పోయింది. నోరెత్తే అవసరంగూడా లేకపోయిందేమో? ఆమె అతన్ని ఓరకంట

చూడ సాగింది. కాని అతనికి ఒళ్లు తెలియటం లేదు. అతడంగవస్త్రము మాత్రమే కట్టుకొన్నాడు. ఆమె నేలపైనుంది. అతని అంగభంగిమలు సోయా ఆమెకు చూడ వీలయింది. ఆతడు ఆజాను బాహుడు. ఎర్రని దేహచ్ఛాయ కండలుదేరిన శరీరం. విశాలమైన వక్షస్థలం. అంతమైన ముక్కు వంకలు దిరిగిన వెండ్రుకలు. కోర మీసాలు. ఆమెకు చూస్తున్నకొద్దీ అతనిలోని విశిష్టత అడుగడుగునా గోచరిస్తోంది.

అతని చేతిలోంచి సబ్బుపెట్టె జారి కాలిమీద పడింది. దానితో అతనికి స్పృహ వచ్చింది. తను చేస్తున్న దానికి భయపడి వెనక్కు తిరిగి గబగబా లోపలకువెళ్ళి బట్టలు వేసుకొని బైటకు వెళ్ళిపోయాడు.

రఘురామ్ సాంప్రదాయంగల వంశంలో బుట్టినవాడు మంచి సంస్కృతి గలవాడు. ప్రతి దానిని సవిమర్శజేసి యిది ఔను యిది కాదు అని తేల్చి నిర్ణయించగల సమర్థుడు. అతని మనస్సు కిప్పుడు పెద్ద బాధ పట్టుకు పీకుతున్నది. తను చాల పొరపాటు చేశాడు. ఏదైనా యించుక మనసుకు బాధ కలిగితే విమర్శజేసి న్యాయం జేసేవాడుక.

ఒంటరి స్త్రీ అందులో యువతి స్నానంజేస్తుండగా తను ప్రవేశించటం చేయరాని అపచారం? కాని అందులో ఆమె ఉన్నసంగతి అతనికి తెలియదు. తెలిస్తే వెళ్ళివాడే. అయినా ఆలోచించ నక్కరలే? ఏమిటి ఆలోచన? ఆమె అందులో ఉన్నసంగతి అతని కెట్లా


సౌందర్యపోషణకు....




సౌందర్య మనునది భగవదనుగ్రహం. చవక బారు వస్తువులు వాడి ఆ సౌందర్యమును పాడుచేసుకొనకండి. మంచి చెడ్డలు తెలిసినవారు మైసూరు చందన సబ్బుతో తమ అందమును, ఆరోగ్యమును కాపాడుకుంటున్నారు.

మైసూరు చందనసబ్బు

గవర్నమెంటు సోపుఫ్యాక్టరి.

బెంగుళూరు. (ఇ. యస్. టి. ఎవ్. ఎ. మెంబరు)

తెలుస్తుంది? పోనీ ఆమె అయినా పాపం! ఆమె దూర దృష్టి పోలేదు. ఆమె యింకొకరు తలుపు తెరచుకొని వస్తారనుకోలేదు. లేకపోతే తలుపు గెడియ వేయదా? ఎన్ని చెప్పినా ఏం జేసినా ఏం లాభం? జరిగిన దానికి విచారించి ఏం ప్రయోజనం? తప్పు తన ఒక్కడిది కాదు గదా? ఆమెలోగూడ లేక పోలేదు. న్యాయంగా ఆలోచిస్తే గడియ వేసుకోక పోవటం ఆమెదే తలుపు వేసికోక పోవటం పొరపాటే గావచ్చు. ఆ పొరపాటుకు జరిగిన యీ గ్రహపాటు అని అభినందించక తప్పదు.

ఆమె ఆడది, తప్పు ఆమెమీద దొర్లించ గూడదు. ఎవరుచేసినా తప్పుతప్పే దానికి ఆడ మగ పెద్ద చిన్న అనే తారతమ్యం లేదు.

## 3

రఘురామ్ ఆరాత్రి యింటికి వచ్చేసరికి పదిగంటలు దాటింది. లోపలకు ప్రవేశించాడు. ఆగదికి యింటికి మధ్య వాకిలి వుంది. ఆ తలుపులకు కిటికీ అమర్చబడి వుంది, కిటికీ తలుపులు తీసిఉన్నాయి. లోపలి దీపపు కాంతి కొద్దిగా యీ గదిలోకి ప్రసరిస్తున్నది. అదివరకు ఎన్నడు తెరవ బడని తలుపులు ఆరోజు తెరచి యున్నందుకు రఘురామ్ విస్తుపోయాడు. లైటువేయలేదు. అట్లాగే కిటికీ దగ్గరకు వెళ్ళాడు.

తెల్లని సిల్కు దుస్తులతో నల్లని విరబోసుకున్న వెంట్రుకలను దువ్వుకుంటూ ఉదయం చూసిన వనిత సోఫాలో కూర్చుండటం అతనికి కనుపించింది. అతని ఆపాదమస్తకం విద్యుత్ప్రవాహం జరిగింది. ఆశ్చర్యానికి అంతులేక పోయింది. భయం వేసింది. మనిషేనా అనిపించింది. ఆయింట్లో దయ్యం లేదుగదా? ఆమె కదలలేదు. బహుశా అతను వచ్చిన అలికిడి కాలేదేమో? ఆమె అలాగేఉంది. ఆమె ముకకాంతి దేదీప్యమానమై అతనిని అంధకార బంధురంలో ముంచేసింది.

ఆ నల్లని ఉంగరాలు తిరిగిన వెంట్రుకలు, వాటి మధ్యన అప్పుడప్పుడు బయటికివచ్చే తెల్లని క్రీవేళ్ళు అతనిని పరవశత్వంలో ముంచేసినయి, ఆమె లేచి అటూ ఇటూ ఒక మాటు తిరిగింది. ఆమె నడకలోని వయ్యారం అనడంలోని సన్నదనం. ఆ ఉన్నత ప్రదేశాల స్థూపవం. ఆ ఎర్రని పెదవుల సౌమ్యం పదహారేళ్ళ పసగల యవ్వనానికి పొదిగిన నవరత్నాలై ఆమెను సహజ సర్వాలంకార శోభితనుజేసి సర్వాంగ సుందరిని జేసినయి. ఆమె వంపు సొంపులు అతన్ని గిలిగింతలు బెట్టినయి.

ఆటువంటి స్త్రీ నతడెన్నడూ చూడలేదు. ఆమె జడ అల్లుకున్నది. అదివరకే తీసిఉండటంలో వెనుకకు ఒరిగి అతడు లోపలకు జారి క్రిందబడ్డాడు. ఆమె భయంతో వెనక్కు తిరిగింది. కాని వెంటనే సంబాళించుకుంది. ఆమె వెంటనేవచ్చి అతన్ని లేవదీయబోయింది. ఆ ఉన్నత శరీరాన్ని ఆ స్వల్పశరీరం మోయలేక పోయింది. కాని అతని సహాయంకూడా కలవటంవల్ల అతన్ని మెల్లగా మంచం మీదకు చేర్చగలిగింది. ఆ నడకలో వారి శరీరాలు పరస్పరం ఒత్తుకున్నాయి.

ఆమె అతని ముఖంవైపు చూడలేదు. రెండవవైపు తిరిగి పమిట సర్దుకొన బోయింది. తన జాకెట్టు మీద పమిటమీద రక్తం కనుపించింది. ఆమె హృదయం కంపించింది. వెనక్కు తిరిగి అతని ముఖంవైపు చూసేసరికి అతని ముఖాని కొక గాయంతగిలి నెత్తురు గారుతున్నది. అతడు క్రిందపడ్డప్పుడక్కడొక చక్కు ముక్కు ఉండి గుచ్చుకున్నది. అంత బలమైన గాయంగాదు గాని నెత్తురు కళ్ళచూసింది. ఆమె ఏదో తీసికొచ్చి ఆ గాయానికి పూసింది. రక్తం ఆగింది.

రఘురామ్ పడుకుని కళ్ళు మూసుకున్నాడు. ఆమెకు యింకా భయం ఎక్కువైంది. అతని చెంపమీద చెయి వేసి చూసింది. కాలిపోతున్నది. హృదయం మీద చెయి వేసి చూసింది. వేగంగా కొట్టుకుంటున్నది. ఆమెకు గాభరా ఎక్కువవుతున్నది. దానికి అనేక కారణాలు కలిసివచ్చాయి.

ఆమె చెయితీయనేలేదు. అతడే కళ్ళు తెరిచాడు.ఆమె అడిగింది.'ఎలా ఉంది?' అని ''ఫరవా లేదు. కాస్త ఆయాసంగా ఉంది'' అని సమాధానం అతని నించి వచ్చింది.

ఆమె ముఖంలో దైన్యం బాగా అవరించింది. అప్పుడు గూడా ఆమె ముఖం వాడి పోలేదు. ఆమె వదన సౌభాగ్యశోభ వెలగలద్దె వికసిస్తున్నది. అతనివైపు చూస్తునే ఉన్నది. అతనికి ఏం తోచటం లేదు. ఎన్నడూ ఎరుగని ఆ కోమల స్త్రీ కరస్పర్శ అతనికి ఆశ కలిగించింది. ఆవేశ పరిచింది. ఆమె హస్త కమలాన్నందుకుని చెంప కానించుకున్నాడు. ఆమె తెప్పరిల్లింది. తన రెండోచేత్తో

అతని ముఖాన్ని తడివింది. అతనికి ఒళ్ళు పులకరించింది. ముఖం వికసించింది. అతని కళ్లు నవ్వినయి. ఆమె వెన్నెల లాంటి నవ్వుకు నల్ల కలువల్లాంటి ఆమె కళ్లు వికసించినయి. అతడామె మెత్తని భుజాల్నందుకున్నాడు. ఆమె ఆ బరువును మోయలేక అతనిమీద వాలిపోయింది. ఆ సన్నని కటి ప్రదేశాన్ని తన హస్తంతో బంధించి ఆ ముఖాన్ని రెండు చేతులతో తనవైపు లాక్కొని తనివి దీర మూర్కొన్నాడు. ఆమె నవనాడులు పరవళ్ళెత్తినయి. కుసుమ గుచ్ఛంలాంటి ఆమె శరీరం అతని బాహులతా పంజరంలో సద్వినియోగమైంది.

ఈ భ్రమరం కోసం ఆ గులాబి ఎంత కాలం నుంచి వేచిఉందో? వారలా చాలా సేపున్నారు. ఆమెకు విముక్తి కలిగింది. తేనె పీల్చబడిన పూవులాగ ఆమె అతని కౌగలినుంచి నలిగిన సున్నితమైన తన ఉన్నత ప్రదేశాలతో లేచింది.

ఆమె ఫలహారాలు పాలు పండ్లు అతనికీయబోయింది. అతడామె ఆధారాన్నే ఆశిస్తున్నాడు గాని ఆ మధుర పదార్థాల నాశించడం లేదు. ఆమె తినిపించి పాలు త్రాగించింది. మరల ఆమెను తన వశము జేసికొన్నాడు. ఆమె అతని నెట్లో మరిపించింది.

అతడు ధుస్తులు మార్చుకోబోయాడు. ఆమె అతని వెంట బోయి తెల్లవస్త్రాన్నిచ్చింది. దాన్ని కట్టుకున్నాడు. ఆమెకిపుడుదయం చూసిన సుందరాంగాలలో దివ్య మోహనసుందర విగ్రహం సాక్షాత్కరించినట్టుంది. ఆమె అతని ఉన్నత భుజాల్ని ఒకమారు తన తామరతూండ్లవంటి హస్తాలతో బట్టుకొన్నది. అతడామెను హృదయానికి హత్తుకున్నాడు. ఆమె అతని విశాల వక్షముపై వాలిపోయింది.

ఆమెను తన హస్తాలమీద తల్పం మీదికి జేర్చాడు. అతడామెను తనలో లీనం చేసుకున్నాడు. ఆమె సాక్కిపోలి అతని శరీరంలో భాగమై పోయింది.

రఘురామ్ "నీ పేరు?" అని ప్రశ్నించాడు.

ఆమె "అరుంధతి" అని సమాధాన మిచ్చింది.

రోజులు దొర్లి పోతున్నాయి. రోజొక క్షణంగా సాగి

TEL: "SANTHA" TIRUCHY

FACTORY: TIRUCHY



V, P, N.

ఒరిజినల్

శాంతా వజ్రములు

(రిజిష్టరు నెం: 7493)

రాయల్ స్టార్ వజ్రములు

(రిజిష్టర్డు నెం: 7494)

Prop: V. P. నరసిమ్మలు నాయుడు

షరాపు వ్యాపారము

పెద్ద బజారు, : : తిరుచిరాప్పళ్ళి.

వి. పి. పి. ఆర్డర్లు వెంటనే గమనించబడును.

పోతున్నది. అతడామెవల్ల తన కిల్లిచ్చిన ముసలమ్మ తన భర్త పినతల్లి అని, తన కూతురు సుస్తీగా ఉన్నదన్న వార్త విని వెళ్ళిపోయిందని, వెళ్ళేప్పుడు రఘురామ్‌తో చెప్పివెళ్ళాలని చాల ప్రయత్నించిందని కాని కలుసుకునే అవకాశం లేక వెళ్ళిపోయిందని విన్నాడు.

## 4

రఘురామ్ యిప్పుడు తన పద్ధతులు మార్చుకున్నాడు. ఉదయం ఏడింటికి కాలేజీకి వెళ్ళి సాయంత్రం అయిదవగానే యింటికి వస్తాడు. అరుందతి రోజూ సాయంత్రం రఘురామ్ యింటికి రాగానే వేణ్ణీళ్ళతో స్నానం తాను స్వయంగా చేయించి తెల్లబట్టలు కట్టబెడుతుంది. ఏడింటికల్లా భోజనంజేసి ఏవేవో మాట్లాడుకుంటూ మెల్లగా పడక చేరుతారు. తెల్లవారుఝాము నాలుగింటికల్లా తాను లేచి యింటిపనులు చూసుకోవటానికి వెళుతూ రఘురామ్‌ని లేపుతుంది చదువుకోవటానికి.

రఘురామ్ పైన బట్టవేసుకోపోతే అరుంధతి అది తీసివేస్తుంది. ఆమెకు అతని విశాల బాహువుల్ని వక్షస్థలాన్ని కండలు దేరిన శరీరాన్ని చూడటంపై మక్కువ ఎక్కువ. దాన్నతడు నిరాకరించ లేకపోయాడు అతడామె కోర్కె తీర్చాడు. ఆమె అతని బాహుల్ని వక్షస్థలాన్ని అనేకసార్లు ముద్దాడింది. అతని వక్షస్థలంలో ఆమె తనముఖం దాచుకుని భుజాలుపట్టుకుని విశ్రమించి సుఖించేది అందుకతడు కాదనలే పోయాడు.

ఆమె తిరిగి మరొకసారి చెప్పింది. ఆమె భర్త ఒక పెద్ద వ్యాపారస్థుడని; ఆయనకు తనను బలవంతాన కట్టారని, అవి ఆమె భర్త అన్నమాటలు గాని తనవిగావని ఆయనకు ముప్పై యేళ్ళేగాని పుంసత్వ హీనుడనని తనతో జెప్పి తన సుఖాని కడ్డు రానన్నాడని, ఆసంగతి వినగానే తనకు పై ప్రాణం పైనలేచి పోయిందని, ఆత్మహత్య పాపం గనుక జీవచ్ఛవంలాగే ఉండి పోదామనిపించిందని పడుపు వృత్తికి తన మనసంగీకరించలేదని కాని రఘురామ్‌ని చూడగానే కొద్ది కొద్ది కాలమైనా అతనితో సుఖంగా ఉండి జీవితం చాలిద్దామని అనిపించిందని చెప్పి అతని కాళ్ళ మీదపడి ఏడ్చింది. దానికి అతని హృదయం నీరైపోయింది. ఆమెను తన అక్కున జేర్చుకుని లాలించాడు.

ఒకరోజు అర్ధరాత్రి రఘురామ్‌కు మెలకువ వచ్చింది. ప్రక్కన అరుంధతి లేదు. అతడు తొట్రు బడ్డాడు. లేవబోయేసరికి ప్రక్కగదిలో మాటలిట్లా వినబడ్డాయి.

"ఈన ఎవరు ?"

"మన ముందు గదిలో అద్దె కుంటున్నారు."

"ఎన్నాళ్ళయింది ?"

"ఈమధ్య మీపిన్నిగారే వెళ్ళే ముందు యీగది యిచ్చారు.

"అలాగే! సరే!! నేను వెళ్ళొస్తాను!!!"

"ఎక్కడకు వెడతారు. ఈఒక్క రాత్రయినా యింటి దగ్గర నిద్రపోకూడదా ? ఒక్క రోజైనా నేను మీసేవకు నోచుకోలేదా "

"నాకు సేవకేం కొరత. సేవ చేయటాని కెంత మంది లేరు !"

"వాళ్ళూ నేను సమానమేనా? ఆభాగ్యమే నాకూ పట్ట గూడదా ?"

"నిజమే. కాని నీ మెత్తని చేతులకా శ్రమనియ్య కిష్టం లేదు వెళ్ళిరా?"

"ఉండటానికి వీలులేదా !"

"లేదు ! అక్కడి పనాగి పోతుంది. డబ్బుతీసి కెళ్దామని వచ్చాను. చాలా అవసరం. అక్కడే తీరిక చేసుకుని నిద్రపోతాను. నేను మాత్రం అంతగా ఆరోగ్యం పాడుచేసు కుంటానా? నామీద నీకుండే అనురాగం నిన్నట్లా అనిపించింది. అభిమానంతో లోపల విషయం పైకి పొక్కలేక నలుగురి వత్తిడికి తలవాల్సి చాలా కాలానికి నిన్ను చేసుకుని నీకు తీరని అన్యాయం చేశాను. భగవంతుడు నన్నిట్లు పుట్టించాడు. స్త్రీ సౌఖ్యాన్ని పొందటానికి నేను నోచుకోలేదు. ఈ జీవంలేని జీవితం భరించలేను.

"అట్లా అనకండి !"

"అవును అనను నేను బ్రతకాలి, బ్రతుకుతాను. లోకంలో నీవు సలక్షణంగా ఉండటం కోసం నేను బ్రతుకుతాను. అనాధను గదా. అనినిన్ను నాకుగట్టారు. ఇక్కడ నాధా ఉండికూడా యీ నాథత్వం నేతిబీర అయింది. నేను నిన్ను అన్యాయం చెయ్యను. నాకున్నదంతా నీదే. నేను నిన్ను సోదరిలా చూచుకుంటాను.

నీమనస్సు నాకు తెలుసు. నీ నిశ్చితాభిప్రాయం గూడ నాకు తెలియక పోలేదు. అతని అనుగ్రహం సంపాదించు. అతనితోనే నీ జీవితం సాగించు. మనలోగల యీ గుట్టులోని ఏవిషయాన్ని బైట పడనీయకుండా కాపాడుకో.'' అనేసరికి ఆమె అతని పాదాలపై బడి ఏడుస్తున్నది.

రఘురామ్ అక్కడికి పోదామనుకున్నాడు. కాని అక్కడికి పోవటం ఎంత రసభంగం. తమాయించుకుని ముందుకు పోయిన కాలును వెనక్కు తీసుకున్నాడు. జారిందికాలు గనుక సరిపోయింది!

''విచారించకు! నేను వస్తాను నీకు కావలసింది తీసికో ఆ పెట్టెలో ఉంది'' అని వెళ్ళిపోయాడు.

ఆమె గేటుదాకా వెళ్ళి ఆయన్ను సాగనంపి వచ్చింది. లోపలకు వచ్చింది రఘురామ్ ఏమీ ఎరుగనట్టు కళ్ళు మూసుకుని పడుకున్నాడు.

ఆమె హృదయం శోకంతో నిండిపోయి ఉంది. ఎవరైనా పలుకరిస్తే బావురు మనటానికి సిద్ధంగా వుంది. ఆయన తాళికట్టిన మగడు. కాని కన్న తండ్రి లాగా ఆమె కన్నివేళలా కావలసిన వన్నీ'స్తునే ఉన్నాడు. భర్తగా ఉండే అధికారం ఆయనకు లేకపోయింది. అందుకు ఆయనకు యోగ్యత లోపించింది. అట్లా ఉండటానికి ఆయన ఏనాడు సహించడు. తాను చేసుకున్నది. ఆమెను పోషించడానికి అని అంటాడు.

ఆమె చిన్న తనంలో తల్లినీ తండ్రినీ కోల్పోయింది. మేనత్త గారింటిలో పెంచబడింది. ఆమెను వాళ్ళెన్నడూ కష్టబెట్టలేదు. గాని ఇంత యిష్టం జూపే వాళ్ళు


REGD No.




89517

తంతి:
పాపులర్.

REGD No.




157741

# గ్యారంటీ పాపులర్ వజ్రములు
# సిరంజీవి వజ్రములు

## పాపులర్ డైమండ్స్ కంపెని,

PROP: K. N. వెంకట్రామ శెట్టి,

99, పెద్దశెట్టి వీధి, : : తిరుచ్చిరాపల్లి-1.

పాపులర్ జువల్లరి క్యాట్లాగు కొత్త డిజైనులతో విక్రయమునకు తయారుగా ఉన్నది.

ధరల జాపితా కావలసినవారికి ఉచితంగా పంపబడును.

వి. పి. ఆర్డర్లు వెంటనే గమనించబడును.

కారు. ఆమె ఆయింట ఉన్నంత కాలం మసిపూసిన మాణిక్యంలాగుండి పోయింది. ఆమె సహజ సౌందర్య రాశి అయినా ఆమెకు ఒక్క సంబంధం గూడా వచ్చేది గాదు. ఆమె అందం మరుగు పరచబడింది, వయసు వస్తున్న కొద్దీ, బుద్ధి వికసిస్తున్న కొద్దీ ఆమెకు కడుపులో దిగులు ఎక్కువవుతూనే వుంది. దానికితోడు ఎంతకాలానికి ఒక్క సంబంధం గూడారాలేదు.

ఎంతకాలం వాళ్ళ సొమ్ముని వృధాగా తినాలి? తనెవరైనా చేసుకుని తీసుకొనిపోతే ఆయన పాదాల దగ్గిర బ్రతకవచ్చు.—ఈ విధంగా ఆమెరోజూ వలపోసుకుంటుంది.

ఆయింటిలో విపరీతంగా చాకిరిచేసేది. కొంత హృదయశాంతి కోసం, ఇంతలో తన పున్నెంపుచ్చి ఈయన భర్తగా లభించాడు ఈ సంబంధానికి అంతా ఆశ్చర్యపోయారు.

"ఆమె అదృష్ట జాతకురాలు" అన్నారు అంతా. అది నిజమే అనిపించింది. ఆమె అలంకరింపబడి పెళ్ళిపీటల మీదికి తీసికొచ్చేసరికి అంతా ఓకగరుచుకొన్నారు. ముక్కున వేళ్ళు వేసికొన్నారు. ఆమె అందానికి ఆభాగ్యం అచ్చంగా బంగారానికి తావి అబ్బినట్లుగా ఉంది.

"ఇది యింత బాగుంటుందనుకుంటే మా చంద్రానికి చేసుకునే వాళ్ళం" అని ఒకావిడ. "సుందరానికి చేసుకుందామ"ని యింకొకావిడ "నేనప్పుడే అనుకున్నా అదిఎప్పటికైనా అదృష్టవంతురాలే అవుతుందని" మరో ఆవిడ అన్నారు. అరుంధతి తన కష్టా గట్టెక్కినాయి గదా అనుకుంది,

పెళ్ళైన మాసానికి అరుంధతిని భర్త కాపరానికి తీసికెళ్లాడు. తన భర్త పినతల్లి కాపరం పెట్టించి నెలైనా కాక మునుపే వెళ్ళిపోయింది. తన కింతటి భాగ్యం కలిగినందుకు మురిసిపోయింది. కాని భర్త తనను జేరలేదు. ఆమె కారణం తెలియక కుమిలిపోయింది, ఒకరోజు భర్త కాళ్ళమీదపడి తను చేసిన తప్పేమిటని వెక్కి వెక్కి ఏడిచింది. ఆయన యదార్థం చెప్పివేశాడు. తన నిర్మలమైన సోదరప్రేమను వెళ్ళబుచ్చాడు. ఆమె విచారపడలేదు. తన భర్తలాగా తనుగూడా జీవితమంతా ఉండిపోవాలని గుండె రాయి జేసుకుంది. భర్త ఆమెకు స్వేచ్ఛను ప్రసాదిస్తూ ప్రతిఫలంగా తనకామె వంశాంకురాన్ని ప్రసాదిస్తే సంతోషిస్తానన్నాడు. ఆమె భర్తకు సమాధానం చెప్పలేదు.

కాని ఆమె రాయిగా జేసుకున్న గుండె ఆనాటి ఉదయం రఘురామ్‌ని జూడగానే కరిగిపోయింది. ఆశ జనించింది. జన్మ ఎత్తినందుకు సుఖపడాలనిపించింది. అవకాశమున్నపుడు అనుభవించలేక పోవడం తను కోరుకున్న స్వామిని సాక్షాత్కరించుకోవాలనుకుంది. కార్య సాఫల్యం అయింది. ఫలప్రాప్తికోసం ఎదురుచూస్తున్నది. రఘురామ్ ఆమెకు దైవ సమానుడు. ఆమె పవిత్రప్రేమతో అతన్ని ఆరాధించింది. అతని సౌందర్య సౌష్ఠవానికి తన వయ్యారపు సోయగాన్నంకితజేసింది. ఆమె యిహసుఖాన్ని గూడా పొందింది. ఆమె కోరిక సిద్ధించింది. ఆమె ధన్యురాలు, అన్నీ ఒక్కమాటు తలుపుకు వచ్చినయి.

దీన వదనంతో కుమిలి కుమిలి ఏడుస్తున్నది అరుంధతి ఆమె హృదయాన్ని పదిలపరిచే వారెవరు? ఆమె కళ్ళనీళ్లు పమిటచెంగుతో తుడుచుకుంటున్నది. అది గ్రహించి రఘురామ్ లేచాడు.

"ఆమె తొట్రుబడుతూ లేచి" ఎప్పుడు లేచారు?" అన్నది.

"చాలసేపైంది. అంతా విన్నాను, నిన్ను నేను విడవలేను. అరుంధతీ! నా జీవితాన్ని నీకోసం ధార పోస్తాను." అంటూ ఆమెను దరిజేర్చుకున్నాడు ఆమె అతని హృదయసీమపై వాలి అంతా కన్నీటితో తడిపి వేసింది.

## 5

ఆమె గర్భవతి అయింది. అరుంధతి బలవంతంమీద రఘురామ్ పరీక్షలు కాగానే స్వస్థలానికి వెళ్ళిపోయాడు. మొదటి సంవత్సరం ఏదో వంకబెట్టి యింటికి వెళ్ళలేదు. ఈసారి వెళ్ళినా నిలువలేదు. తిరిగివచ్చాడు.

అరుంధతి హాస్పటల్‌లో ఉంది. లోపలకు వెళ్లాడు. అతనికి అరుంధతి కనుపించింది. ఆ ప్రక్కనే ముద్దులు మూటగట్టి పాపడు కనిపించాడు.

ఆమె అతన్నిచూసి చిరునవ్వు నవ్వింది. అక్కడ యింకెవరూ లేరు, వారిద్దరే ఉన్నారు. ఆమె రఘురామ్‌ని

కూర్చోమన్నది. ఆ ప్రక్కనే కూర్చున్నాడు అరుంధతి యీ విధంగా అనసాగింది.

"నన్ను క్షమించండి. ఇంతకాలం మీతో సహచరించాను. మీకు ఆనందాన్నిచ్చాను. నేను పొందాను, ఆశించినది రెండవది యీ పాపడు కలగటం ఇక నేను భూమిమీదికి వచ్చిన పని అయిపోయింది. ఇక మీదట నాలాటివాళ్లు ఉంటే లోకానికి వెగటుపుడుతుంది. ఈ పాపడు నా భర్తకు వంశాలకురంగా ఉంటాడు. ఇందులో మీరేమీ ఆశించకండి. జరిగిందంతా మరిచిపొండి, అందమైన భార్యను చేసుకుని సుఖంగా కాపరం చెయ్యండి. నన్నిక మరిచిపొండి. ఈ పరమరహస్యాన్ని ఎవరికీ తెలియ నియ్యవద్దు!"

"నేను పెళ్లి చేసుకోను. నీతోపాటే ప్రాణం విడుస్తాను."

"మీరట్లా అనకండి. అవతల మీ వంశమర్యాదలు చూసుకోండి. నన్ను విడిచి పెట్టండి" అంది.

"అంతేనా?" అన్నాడు రఘురామ్ నిస్పృహతో.

"ఔను! ఆ పాపముఖ చూడండి ఎలా ఉందో?"

దానికి రఘురామ్ నవ్వుకున్నాడు చిరునవ్వుతో," "అచ్చంగా నాలాగా ఉన్నాడే?" అన్నాడు.

"అదొక్కటూ పాపకు మీ నుంచి లభించేది. పాపకు పేరేం పెట్టారో తెలుసా?" కొంటెగా అంది.

"ఏమిటి?"

"రఘురామ్ ప్రసాద్!" అంది నీరసంగా నవ్వుతూ. ఆమె తనున్న ఆ నీరస స్థితిలోగూడా ఆ కొంటె తనానికి ఆలా నవ్వుచూ అతనికి పట్టరాని ఆనందం గలిగింది. ఆమె నొకమాటు ముద్దుపెట్టుకోవాలనుకున్నాడు. కాని సాహసించలేక పోయాడు. ప్రక్కనున్న పసిపాపను ముద్దుపెట్టుకున్నాడు. కాని అతనికి పూర్తిగా తృప్తి కలగలేదు. ఆమె బలవంతంమీద ఆరోజు సెలవు తీసికొని వెళ్ళిపోయాడు.

ఉదయం వచ్చేసరికి ఆగది కాళీ చేయబడి వుంది. అక్కడి నర్సు నడిగాడు. ఆమె రాత్రి యీ లోకాన్ని విడిచి వెళ్ళిపోయిందని కుర్రాణ్ని తండ్రి తీసుకొని వెళ్ళిపోయాడని చెప్పింది.

రఘురామ్ కుప్పకూలి పోయాడు. అదేనా కడసారి చూపు. అరుంధతీ! అని తనలో శబ్దం వినిపించింది. కాలు కదలలేదు. కళ్ళనీరు చెమ్మగిల్లింది. దారి కనుపించలేదు.

బాలురు మొదలు వృద్ధులవరకూ
స్త్రీ, పురుషులందరుకూ పూర్ణతృప్తినిచ్చు
మా
తంతి: YENKAYCEE. ఫోన్: 199
"నటరాజా" బనియనులు
TRADE MARK
N.K.C.
ఆకర్షణకు, ఆకారమునకు మన్నికకు శ్రేష్ఠమైనవి
తయారుచేయువారు:
నటరాజా నిట్టింగ్ కంపెనీ,
74, కుమరన్ రోడ్డు, తిరుప్పూర్
ఆంధ్రకు, ఒరిస్సాలకు సోల్ ఏజంట్లు :—
ఓరియంటల్ టెక్స్టైల్ ఏజన్సీస్, రాజమండ్రి.